





హరిజనవాడ పాఠశాలలో మన ఊరు-మన బడి పనులు మధ్యలోనే ఆగిపోయిన దృశ్యం

బాలికల ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్ల పరిస్థితి

గంజ్ ప్రాథమిక పాఠశాలలో విరిగిపోయిన తరగతి గది తలుపు

కష్టాల వెంబడి

- నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం
- చాలా చోట్ల మధ్యలోనే ఆగిపోయిన మన ఊరు-మన బడి పనులు
- బిల్లులు రాకపోవడంతో పనులను ఆపివేసిన కాంట్రాక్టర్లు
- ఇప్పటికీ కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు
- పలు పాఠశాలల్లో తాగు నీరు, మౌలిక వసతుల కొరత
- వానొస్తే పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఇబ్బందులే..
- సమయానికి రాని ఉపాధ్యాయులు
- నిబంధనలను పట్టించుకోని ప్రైవేట్ పాఠశాల నిర్వాహకులు
- జిల్లా విద్యాశాఖాధికారుల చర్యలు కరువు

కామారెడ్డి టౌన్, జూన్ 11: జిల్లాలో నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను తొలగించడంతో పంచాయతీ, మున్సిపల్ సిబ్బందితోనే పరిశుభ్ర పనులు చేపడుతున్నా అవి పూర్తిస్థాయిలో ఎక్కడా కొనసాగడం లేదని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఆయా పాఠశాలలు శిథిలావస్థకు చేరినా అందులోనే పాఠాలు కొనసాగుతుండడంతో పాటు సౌకర్యాల లేమితో పాఠశాలలు కొట్టుమిట్టడుతున్నాయి. ప్రస్తుతం అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద జిల్లాలోని 947 పాఠశాలల్లో విద్యుత్, మంచినీటి, మరుగుదొడ్ల మరమ్మతులు, మైనర్, మేజర్ రిపేర్లను చేస్తున్నప్పటికీ అవి ఇంకా కొనసాగుతునే ఉన్నాయి. తరగతి గదులలో పిల్లలు వచ్చి కూర్చుంటే ఏ విధంగా పనులు కొనసాగిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. గత ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమం కింద పాఠశాలలను గుర్తించినప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో పనులు జరగలేదు. ఇప్పటికీ కొన్ని పాఠశాలల పనులు నత్తనడకన కొనసాగుతుండగా మరికొన్ని పాఠశాలల్లో వేసవిలో పనులు నిలిపివేత, కాంట్రాక్టర్‌లు బిల్లులు రాకపోవడంతో ఆ నిర్మాణాలు కూడా మధ్యలోనే ఆపి వేశారు. ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా విద్యార్థులు ఇబ్బందులు పడక తప్పదనే అభిప్రాయాలు విద్యార్థి సంఘ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్ లేక అయితే ఇంటికి లేదంటే బహిరంగ ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తోంది. కనీసం తాగేందుకు, ఇతర అవసరాలకు నీరు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వానొస్తే పలు పాఠశాలల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటనలు లేకపోలేదు. ఇక ప్రైవేట్ పాఠశాలల పరిస్థితి అలానే ఉంది. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు ఫీజులు లాగుతూ కనీస అర్హతలేని వారితో బోధించడమేకాకుండా కొన్ని తరగతుల వరకే అనుమతు లు తీసుకుని పై తరగతుల వరకు పాఠశాలలను కొనసాగిస్తున్నారు. పుస్తకాలు, నోట్‌బుక్‌లు, పాఠశాల డ్రెస్‌లు అమ్మవద్దని విద్యాశాఖాధికారులు చెబుతున్నారే తప్ప ఆయా పాఠశాలలపై మాత్రం చర్యలకు ముందుకు కదలడం లేదు.

నత్తనడకన అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు

జిల్లాలోని 947 ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద రూ.39 కోట్ల వరకు వచ్చినట్లు అధికారులు పేర్కొంటున్నారు. అలాగే 2801 గ్రీన్‌చాక్ బోర్డు కూడా త్వరలో తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ నిధులతో పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల రిపేర్లు యుద్ధ ప్రాతిపదికన చేసేందుకు పనులు చేపట్టారు. కానీ ఇప్పటి వరకు అనేక పాఠశాలల్లో పనులు కొనసాగుతుండడంతో ఈ పనులు ఎప్పటికీ అందుబాటులోకి వస్తాయనేది ప్రశ్నార్థకంగా మారింది. అదేవిధంగా గత ప్రభుత్వం మన ఊరు-మన బడి కింద విద్యుత్ సరఫరా, వంట గదులు, ప్రహరీ, డైనింగ్ గదులు, తరగతి గదుల నిర్మాణం, మరమ్మతులు, మరుగుదొడ్లు, కలరింగ్, గ్రీన్‌బోర్డుల ఏర్పాటు, కూర్చీలు, బెంచీలు, డిజిటల్ తరగతి గదులతో పాటు మరికొన్ని మైనర్, మేజర్ పనులు చేపట్టాలా చర్యలు చేపట్టినా గత రెండు సంవత్సరాల నుంచి పనులు కొనసాగుతునే ఉన్నాయి. కొన్ని పాఠశాలలు మాత్రమే పనులు పూర్తి కాగా ఇంకా పెద్ద మొత్తంలోని పాఠశాలలో పనులు నత్తనడకన సాగుతున్నాయి. చాలా పాఠశాలల్లో పిల్లర్ల వరకే పనులు మధ్యలోనే ఆగిపోయాయి. కాంట్రాక్టర్‌లు తాము చేసిన పనులకు బిల్లులు ఇంకా రావడంతో పనులు నిలిపివేసామని దాదాపు కాంట్రాక్టర్లకు రూ.50లక్షల నుంచి రూ.1 కోటి వరకు రావాలని వాపోతున్నారు. ఇటు అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు నత్తనడకన సాగి గత రెండేళ్ల మన ఊరు-మన బడి పాఠశాలల పనులు కొనసాగుతుండడం, మరికొన్ని చోట్ల మధ్యలోనే ఆగిపోవడంతో విద్యార్థులు ఈ సంవత్సరం కూడా అవస్థలు పడాల్సిందేననే అభిప్రాయాలు విద్యార్థి సంఘాల నాయకుల నుంచి వినిపిస్తున్నాయి.

తాగు నీటి కొరత.. అపరిశుభ్రతతో విద్యార్థులకు తప్పని కష్టాలు

కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి, బాన్సువాడ, కామారెడ్డి డివిజన్‌ల పరిధిలోని పలు పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం లేక అటు విద్యార్థులు ఇటు ఉపాధ్యాయులు, సిబ్బంది గత ఏడాది నానా అవస్థలు పడ్డారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మన బడి కింద బాత్‌రూంలు నిర్మించినప్పటికీ అవి విద్యార్థులకు అందుబాటులోకి లేకుండా పోయాయి. పాఠశాల ఆవరణలోనే విద్యార్థులు ఒంటికి, రెంటికి పోవాల్సిన పరిస్థితి ఉంది. మూత్ర విసర్జన, మల విసర్జనతో చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. హరిజనవాడ పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది. గంజ్ పాఠశాలలో అసలు విద్యార్థులకు టాయిలెట్స్ సౌకర్యమే లేకుండా పెద్ద ఎత్తున పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. అసలు విద్యార్థులు బాత్రూంలోకి వెళ్లే పరిస్థితులు లేవు. పాఠశాల భవనం శిథిలావస్థలోకి రావడం, నూతనంగా నిర్మిస్తున్న భవన పనులు ఇంకా కొనసాగుతునే ఉన్నాయి. డైనింగ్ హాల్ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. ఇందిరా నగర్‌లోని ఉర్దూ మీడియం పాఠశాలలో అసలు బోధనకు ఉపాధ్యాయులు కరువయ్యారని కాలనీవాసులు పేర్కొంటు న్నారు. తమ పిల్లలు పాఠశాలలకు వెళ్లి వస్తున్నారే తప్ప విద్యాభ్యాసం సరిగ్గా జరగడం లేదని పేర్కొంటున్నారు. చాలా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినప్పటికీ విద్యార్థులకు నీటి సౌకర్యం ఏర్పాటు చేయకపోవడంతో ఇంటి నుంచి నీటిని తీసుకొని వచ్చే పరిస్థితులు నెలకొన్నాయి. పలు పాఠశాలల్లో విద్యుత్ సమస్య సైతం ఉండడంతో పాటు ఆకతాయిలు వేసవి సెలవుల్లో చేసిన వీరంగానికి బెంచీలు, తలుపులు విరిగిపోయి విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు ఉన్నాయి. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడానికి గతంలో నియమించిన పారిశుధ్య సిబ్బందిని ప్రభుత్వం తొలగించింది. ఈ బాధ్యతను గ్రామ పంచాయతీలు, మున్సిపల్‌కు అప్పగించింది. శానిటేషన్ పనులు చేయడంలో మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వ మైనా ప్రతీ పాఠశాలకు తిరిగి అటెండర్, స్వీపర్, స్కావెంజర్‌ను నియమించాలనే అభిప్రాయాలు ఉపాధ్యాయుల నుంచి వ్యక్తం అవుతున్నాయి.

ఉపాధ్యాయులు వేళకు వచ్చేనా?

పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు వేళకు పాఠశాలలకు రాక విద్యార్థులకు నానా ఇబ్బందులు తలెత్తడంతో పాటు విద్యకు దూరమవుతున్నారు. పాఠశాలకు లేటుగా రావడం, సంఘాల పేరుతో, సమావేశాల పేరుతో పాఠశాలల ముఖం సైతం చూడని ఉపాధ్యాయులు ఎందరో తయారయ్యారు. వారంతా పాఠశాలలకు చుట్టం చూపులా వస్తు విద్యార్థులకు బోధించడం లేదనే విమర్శలు ఉన్నా విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతునే ఉన్నారు. నూటికి అరవై శాతం మంది రియల్ ఎస్టేట్, వడ్డీ వ్యాపారంతో పాటు పొలిటికల్ మీటింగ్‌లకు హాజరవుతూ, ఇతర వ్యాపకాలను పెట్టుకుంటూ విద్యార్థులకు మాత్రం విద్యను అందించడం లేదని విమర్శలు ఎప్పటి నుంచో ఉన్నాయి.

ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనల బేఖాతరు

ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలు బేఖాతరు చేస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో చాలా వరకు బస్సులకు ఫిట్‌నెస్ చేయించలేదు. 232 ప్రైవేట్ బస్సులు ఉంటే కేవలం 101 బస్సులు మాత్రమే ఫిట్‌నెస్ పరీక్షలకు తీసుకువచ్చారు. ఈ వాహనాలు ప్రస్తుతం రోడ్డు మీదకు రావాలంటే మరమ్మతులు చేయించాల్సి ఉంటుంది. వాటికే ఒక్కో వాహనానికి కనీసం రూ.50 వేల నుంచి రూ.70వేల వరకు ఖర్చు అవుతుండడంతో చిన్నపాటి ఆటోలు, వ్యాన్‌లను ఏర్పాటు చేసి విద్యార్థులను తరలించే ప్రయత్నాలు చేస్తున్నాయి. చాలా వరకు గుర్తింపు లేని పాఠశాలలు, అనుమతి ఒకలా ఉంటే మరోలా పాఠశాలలు కొనసాగిస్తున్నవి కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. కొన్ని పాఠశాలలకు అనుమతులు లేవని ప్రకటనలు చేస్తున్నా విద్యాశాఖాధికారులు ఆయా పాఠశాలలను ఎందుకు సీజ్ చేయడం లేదని, వాటిపై ఎందుకు చర్యలకు పూనుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇక చాలా పాఠశాలల్లో అర్హతలేని ఉపాధ్యాయులతో బోధిస్తూ కేవలం ధనార్జనే ధ్యేయంగా పని చేస్తున్న పాఠశాలలపై చర్యలు కరువయ్యాయని విద్యార్థి సంఘ నాయకులు పేర్కొంటున్నారు.





నత్తనడకన కొనసాగుతున్న కామారెడ్డిలోని గంజ్ ప్రభుత్వ పాఠశాలలో భవన, డైనింగ్ హాల్ నిర్మాణ పనులు





ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కిటికీలు, పైకప్పు, పరిసరాల పరిస్థితి



నీటి సౌకర్యం లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్న టాయిలెట్స్

శిథిలావస్థకు చేరిన తరగతి గదులను కూల్చివేయాలి

కలెక్టర్ జితేష్ వి. పాటిల్



శెట్పల్లి సంగారెడ్డిలో వర్షానికి కూలిన పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్

లింగంపేట, జూన్ 11: లింగంపేట మండలంలోని శెట్పల్లి సంగారెడ్డిలో ఇటీవల కురిసిన వర్షానికి పాఠశాల తరగతి గది కూలిపోవడంతో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. శిథిలావస్థకు చేరిన తరగతి గదులను వెంటనే కూల్చి వేయాలని ఏఈని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించారు. కొంత వరకు శిథిలమైన వాటి పై కప్పులను తొలగించి ఆస్బెస్టస్ షీటులు వేయాలని ఏఈని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాఠశాలలు తెరుచకుంటున్నాయి కావున తొందరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో నీటి పారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు, ఏఈ కన్నయ్యరాజు, ఎంఈవో రామస్వామి, ప్రధానోపాధ్యాయడు శేషయ్య, నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

రైతులు ఫాంపాండ్ నిర్మాణాలు చేపట్టాలి

తాడ్వాయి: రైతులు ఫాంపాండ్ నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. తాడ్వాయి మండలంలోని ఎర్రాపహాడ్ రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భూగర్భ జలాలను మరింత పెంచుకోవడం కోసం రైతులు ఫాంపాండ్‌లను నిర్మించాలని తెలిపారు. రైతునేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రైతులకు పలు సూచనలు అందించారు. పత్తిపంట సాగు విధానంపై అవగాహన కల్పించారు. రైతులు సేంద్రియ వ్యవసాయ విధానాన్ని కొనసాగించాలని కోరారు. రసాయనిక ఎరువుల వాడకంతో భూములు సారవంతాన్ని కోల్పోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రహీనుద్దీన్, ఎంపీవో ఎఫ్‌సీ భారతి, తాడ్వాయి ఏవో శ్రీకాంత్, ఏఈవోలు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ

మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ

కామారెడ్డి టౌన్, జూన్ 11: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో మంచినీటి సరఫరాపై కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌తో కలిసి మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, జిల్లా పంచాయతీ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పైప్‌లైన్ లీకేజీలను ఎప్పటికప్పుడు గుర్తించి అరికడుతూ మంచి నీటిని సరఫరా చేయాలన్నారు. కామారెడ్డి మున్సిపాలిటీల్లో 18,800 గృహ సముదాయాలకు ప్రతి రోజు 18.23 మిలియన్ లీటర్ల నీరు అవసరం కాగా మిషన్ భగీరథ, పెద్దచెరువు, బోర్‌వెల్స్ ద్వారా 10.59 మిలియన్ లీటర్ల నీటిని రోజు విడిచి రోజు సరఫరా చేస్తున్నామన్నారు. తరచూ జీపీఆర్ పైప్‌లైన్ లీకేజీల వల్ల నీరు సక్రమంగా రావడం లేదని, భవిష్యత్తు పట్టణ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇందల్వాయి నుంచి మల్లన్నగుట్ట వరకు 24.7 కిలో మీటర్ల మేర రూ.195 కోట్లతో నూతన పైప్‌లైన్ నిర్మాణం చేపట్టనున్నామని, టెండర్లు పూర్తయ్యాయని నిధుల మంజూరు కోసం మంత్రితో చర్చించి ఆరు మాసాల్లో పనులు పూర్తి చేస్తామన్నారు. అమృత్ 2.0 కింద కామారెడ్డి మున్సిపాలిటీలో మంచినీటి సరఫరాకు రూ.93 కోట్లతో రూపొందించిన కార్యక్రమం అగ్రిమెంట్ కావాల్సి ఉందని, త్వరలో అగ్రిమెంట్ చేసుకుని పనులు ప్రారంభిస్తామన్నారు. ఇందుకోసం పెద్దచెరువుతో పాటు టెక్రియాల్ చెరువు నుంచి కామారెడ్డి పట్టణానికి మంచినీటి సరఫరాకు విడివిడిగా ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. పనులు పూర్తి కావడానికి సమయం పడుతున్నందున తాత్కాలికంగా నీటి ఎద్దడి నివారణకు బోర్‌వెల్స్ రీచార్జ్‌కు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు ఆదేశించారు. మున్సిపాలిటీల్లో రూ.21 కోట్ల విద్యుత్, ఫిల్టర్ బెడ్‌ల ద్వారా మంచినీటి సరఫరాకు రూ.17 కోట్ల విద్యుత్ బకాయిలు ఉన్నాయని తెలిపారు. నీటి పన్ను వసూళ్ల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. టీఎఫ్ఐడీసీ పథకం కింద మున్సిపాలిటీల్లో రూ.24కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సరఫరా చేస్తున్న నీరు పసుపు రంగులో వస్తుందని, వాసన వేస్తుందని ఫిర్యాదులు వస్తున్నాయని, నాణ్యత గల నీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకాధికారులు గత మే 7 నుంచి 15 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లీకేజీలను అరికట్టడంతో పాటు బోర్‌వెల్స్ రీచార్జ్, మోటార్ల బిగింపు, నీటి సరఫరా కానీ ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా వంటి పనులు చేపట్టారని, ప్రసుత్తం నీటి ఎద్దడి లేదని కలెక్టర్ వివరించారు. రెండు లక్షల ఎకరాలకు సాగు నీరందించే కాళేశ్వరం 22వ ప్యాకేజీ పనుల ప్రగతిని సమీక్షిస్తూ ప్రస్తుత సంవత్సరంలో చేపట్టే పనులు, పెండింగ్ బిల్లులకు సంబంధించి రూ.375కోట్ల నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని ఇరిగేషన్ ఈఈ విద్యావతికి సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుజాత, మిషన్ భగీరథ ఎస్ఈ రాజేంద్రకుమార్, స్వప్న, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వానాకాలం సాగులో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

భిక్కనూరు, జూన్ 11: వానాకాలం సాగులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, శాస్త్రవేత్తలు అధికారులను సూచించారు. మంగళవారం ప్రభుత్వం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించగా భిక్కనూరు రైతువేదికలో రైతులకు వానాకాలం సాగులో మెలకువలపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ మేరకు మంత్రి మాట్లాడుతూ రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వరంగల్ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ వరి, పత్తి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు, మండల వ్యవసాయాధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పద్మశ్రీ చింతల వెంకట్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంపై తన అనుభవాలు, తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీఏవో భాగ్యలక్ష్మీ, ఏడీఏ అపర్ణ, ఏవో రాధ, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

అక్రమంగా పశువులను తరలిస్తే కఠిన చర్యలు

బోధన్‌రూరల్, జూన్ 11: అక్రమంగా పశువులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని బోదన్ రూరల్ సీఐ నరేష్ అన్నారు. మంగళవారం సాలూర అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి అనుమతులు లేకుండా వాహనాల్లో పశువులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

నవీపేట: ఈ నెల 17న జరిగే బక్రీద్ పండుగను పురస్కరించుకుని అక్రమంగా ఎవరైనా గోవులను తరలిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ యాదగిరి గౌడ్ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని యంచలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆయన పరిశీలించారు.

నేడు ఎన్టీఆర్ అభిమానుల సంబరాలు

బోధన్‌రూరల్, జూన్11: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం మధ్యాహ్నం అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున ఎన్‌టీఆర్, చంద్రబాబు నాయుడు అభిమానుల సంఘం ఆధ్వర్యంలో సంబరాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అభిమానులు గాంధీ, శివన్నారాయణ, సీహెచ్‌వీ హన్మంత్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీఆర్, చంద్రబాబు నాయుడు అభిమానులు, పార్టీ నాయకులు సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మిషన్ భగీరథ సర్వే పరిశీలన

రెంజల్, జూన్ 11: మండలంలో చేపట్టిన మిషన్ భగీరథ సర్వేను మంగళవారం ఎంపీడీవో శ్రీనివాస్ దండిగుట్ట, దూపల్లి, కూనేపల్లి గ్రామాల్లో సర్వేను పరిశీలించారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా అందించిన కుళాయి కనెక్షన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకే మిషన్ భగీరథ ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గౌస్, పంచాయతీ కార్యదర్శి గౌతమి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బీరప్ప కల్యాణోత్సవం

వేల్పూర్, జూన్ 11: వేల్పూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బీరప్ప కామరాతి ఆలయంలో మంగళశారం భక్తిశ్రద్ధలతో బీరప్ప కల్యాణోత్సవం ప్రారంభించారు. గ్రామ కుర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఒన్నాజీ పేట్ గ్రామానికి చెందిన అగ్గు కళాబృందంచే బీరప్ప కామరాతి దేవుళ్ల జన్మవృత్తంతాన్ని నాటిక ద్వారా వివరించారు. అంతకు ముందు కుర్మ సంఘానికి చెందిన కుటుంబాల వారు నైవేద్యాలు వేసి మొక్కులు తీర్చుకున్నారు. పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామప్రజలందరు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని బీరప్ప దేవున్ని వేడుకున్నారు.

ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలి

బోధన్‌రూరల్, జూన్ 11: ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కొనసాగిస్తుందని, బస్సుల సంఖ్యను పెంచాలని ప్రగతిశీల మహిళ సంఘం బోధన్ అధ్యక్షురాలు నాగమణి డిమాండ్ చేశారు. మంగళవారం బోధన్ ఆర్టీసీ డిపోలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి డిపో అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కొనసాగించడం అభినందనీయమని, కానీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీని బట్టి బస్సుల సంఖ్యను కూడా పెంచాలని కోరారు. బస్సుల్లో ప్రయాణికులు ఎక్కువ అవ్వడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. సమస్యల పరిష్కారం కోసం మరిన్ని బస్సుల సంఖ్యను ప్రభుత్వం కొనుగోలు చేసి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు బీపాషా బేగం, గంగామణి, లక్ష్మి, సాయవ్వ, రెహనా బేగం, కళావతి, హైమది, నాగమణి, సమీనా బేగం తదితరులు పాల్గొన్నారు.


మట్టి శివలింగాల ప్రతిమల తయారీ

బోధన్‌రూరల్, జూన్ 11: బోధన్ పట్టణంలోని నగరేశ్వర వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారం మట్టి శివలింగాల ప్రతిమలను తయారు చేయడం ప్రారంభించారు. కార్తీక మాసం సందర్భంగా కాశీలో నిర్వహించే కోటి శివలింగాల అర్చనలో భాగంగా లింగాల తయారీకి మట్టిని అందజేసి మహిళలు శివలింగాలను తయారు చేస్తున్నారు. దైవ కార్యక్రమంలో భాగంగా శివలింగాల ప్రతిమలు తయారు చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆర్యవైశ్య మహిళలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు గంజి ధనలక్ష్మి, కొత్త పద్మావతి, కంటాల అనురాధ, చింతల పద్మ, దేవకి, సింధూర, వరలక్ష్మి, రమ, శివలక్ష్మి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.















పూర్తయిన పండిత్, పీఈటీల ధ్రువపత్రాల పరిశీలన

నిజామాబాద్ అర్బన్, జూన్ 11: పదోన్నతులకు సంబంధించి పండిత్, పీఈటీ పోస్టుల అప్‌గ్రేడేషన్ సీనియారిటీ జాబితా ప్రకారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో లాంగ్వేజ్ పండిత్ తెలుగు, హిందీ, ఉర్దూ, పీఈటీల ధృవ పత్రాల పరిశీలన మంగళవారం ముగిసింది. సీనియారిటీ జాబితా ప్రకారం పండిత్, పీఈటీలు తమ ధృవపత్రాలను విద్యాశాఖ కార్యాలయంలో సరిచూస్తున్నారు. ధృవపత్రాల పరిశీలన ప్రశాంతంగా పూర్తయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్‌వీ దుర్గాప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలుగా పదోన్నతి పొందనున్న డీఎడ్, డీఎస్సీ-2001, 2002, 2003, ఎస్జీటీ ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాను జిల్లా విద్యాశాఖ వెబ్‌సైట్‌లో పొందుపర్చామని సీనియారిటీ జాబితాలోని ఉపాధ్యాయులు మాత్రమే తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, సర్వీస్ బుక్‌లతో బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మధ్యాహ్నం 2గంటలకు సంబంధిత కౌంటర్లలో వెరిఫికేషన్ చేయించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

పాఠశాలలు ప్రారంభమవుతున్నా పూర్తికాని పనులు


పాఠశాలలో లోపల, వెలుపల నాపరాళ్లు వేయని దృశ్యం

● కలెక్టర్ ఆదేశించినా పట్టించుకోని అధికారులు

డిచ్‌పల్లి, జూన్11:మండలంలో 43 పాఠశాలలకు పాఠశాల మరమ్మతులకు రూ.2కోట్ల 50లక్షల నిధులు మంజూరు కావల్సి ఉండగా కేవలం రూ.25లక్షలు మంజూరు కావడంతో పాఠశాలలు ప్రారంభమవుతున్న ఆదర్శ పాఠశాలలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు మారింది. ఆరుపాఠశాలలో మాత్రమే పనులు పూర్తయ్యాయి. మిగతా పాఠశాలలో పనులన్నీ ఎక్కడికక్కడే అపరిశుభ్రంగా మిగిలిపోయాయి. పాఠశాలలు ప్రారంభమవుతున్నా విద్యాశాఖాధికారుల లోపం కారణంగా పాఠశాలలో పనులు పూర్తికాక పాఠశాల పునప్రారంభంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో తాగునీరు లేక పాఠశాలలో ఇబ్బందులు పడనున్నారు. వంట గదులు కూడా అపరిశుభ్రంగా ఉన్నాయి. వెంటనే అధికారులు మరమ్మతు పనులు పూర్తిచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. గన్‌పూర్ ఉర్దూ మీడియం పాఠశాలలో అసంపూర్తిగా పనులు మిగిలిపోయాయి. గదుల్లో వేయాల్సిన నాపరాళ్ల ఇసుక వేసి చేతులు దులుపుకున్నారు.


రేకులు కొట్టుకుపోయిన వంటగది

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం

● ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

నాగిరెడ్డిపేట, జూన్ 11 : ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉత్తమమైన విద్యాబోధన అందించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు అన్నారు. ఆయన మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినీలకు యూనిఫాం దుస్తులను, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన తాను ప్రస్తుతం 18 దేశాల్లో బిజినెస్ చేయడానికి ప్రభుత్వ బడి చదువు ఎంతో ఉపయోగపడిందన్నారు. చాలా మంది రాజకీయ ప్రముఖులు ఐఏఎస్‌లు,చ ఐపీఎస్‌లు పాఠశాలల్లోనే చదివి నేడు అత్యుత్తమ పదవుల్లో కొనసాగుతున్నారని ఆయన గుర్తుచేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలు నేడు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలను డిజిటల్ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కోసం 36 కోట్ల రూపాయలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. రెండు మూడు రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు, ఈ రివ్యూ సమావేశంలో ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించడానికి అన్ని చర్యలు చేపడతామన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ టేకులపల్లి వినీత, జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ సత్యం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్‌గౌడ్, తాండూరు సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు విఠల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఫారూఖ్, ఎంపీడీవో పర్బన్న, ఎంఈవో వెంకటేశం, పాఠశాల ప్రిన్స్‌పాల్ వీణ తదితరులు పాల్గొన్నారు.

మూడులీటర్ల నాటుసారా స్వాధీనం : ఇద్దరి అరెస్టు

సుభాష్‌నగర్, జూన్ 11: నాటుసారాను తయారు చేస్తున్నారన్న పక్కా సమాచారంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గాంధారి మండలం లొంక తండాలో ఉదయం నుంచి దాడులు నిర్వహించారు. తనిఖీల్లో మూడులీటర్ల నాటుసారాను, తయారీ చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఇన్‌స్పెక్టర్ స్వప్న తెలిపారు. గాంధారి మండలంలోని లొంక తండాలో ఉదయం దాడులు చేయగానే నాటుసారా తయారు చేస్తున్న కొందరు పారిపోయారని మిగతా ఇండ్లలో తనిఖీలు నిర్వహించగా నాటుసారా దొరికిందని తెలిపారు. నాటు సారా తయారీకి ఉపయోగించే 500 లీటర్ల బెల్లం పాకం, తదితర వస్తువులు దొరికా యని తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది మంజుల, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అసదొద్దీన్‌కు సన్మానం

ఆర్మూర్‌టౌన్ , జూన్11: లోక్ సభ ఎన్నికల్లో గెలుపొందిన ఎంఐఎం అధినేత అసిదుద్దిన్ ఓవైసీని మంగళవారం ఆర్మూర్ పట్టణానికి చెందిన ఎంఐఎం నాయకులు ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లోని దారుసలాంలో అయనను కలిసి పట్టుశాలువ, పూలమాలతో సన్మానించారు. రాబోయే కాలంలో పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థులు పోటీలో ఉండేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు జహీర్, అబ్దుల్ ఖలీల్, ఉబేద్‌దుల్లా, నిజాముద్దీన్, సయ్యద్, మతిన్, సల్మాన్, ఇర్ఫాన్, సుమీర్, తదితరులు పాల్గొన్నారు.

'పీఎం నరేంద్రమోదీ రైతు పక్షపాతి'

ఆర్మూర్‌టౌన్ , జూన్11: మూడవసారి ప్రధాన మంత్రిగా ఎన్నికైన నరేంద్రమోదీ పీఎం కిసాన్ సమ్మాన్ నిధిపై తొలి సంతకం చేసి రైతు పక్షపాతిగా నిలిచాడని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్, జిల్లా కిసాన్‌మోర్చ అధ్యక్షుడు తిరుపతిరెడ్డిలు అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో వారు మాట్లాడుతూ కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రాష్ట్రంలో 33లక్షల రైతులకు రూ.660కోట్లు లబ్ధిచేకూరుతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్ల రైతు సంక్షేమానికే నరేంద్రమోదీ పెద్దపీఠ వేస్తారని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో ఎంపీ అర్వింద్‌కు భారీ మెజారిటీ ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

సీఎంను కలిసిన డీసీసీబీ బ్యాంక్ చైర్మన్

ఖిల్లా, జూన్ 11: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కుంట రమేష్‌రెడ్డి మంగళవారం కలిశారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని బ్యాంకు కార్యకలాపాలను ఆయనకు వివరించారు. బ్యాంకుకు సంబంధించిన రుణాల పంపిణీతో పాటు ఇతర విషయాలను వివరించడంతో పాటు బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయాలు అందిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు రమేష్‌రెడ్డి తెలిపారు.

దుకాణంలో చోరీ

ఆర్మూర్‌టౌన్ , జూన్11: మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో న్యూ ఆగ్రో ఇరిగేషన్ ఇంజనీరింగ్ వర్క్‌షాప్‌లో గుర్తుతెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. షాప్‌లో సుమారు రూ.లక్షన్నర విలువ గల కేబుల్ వైర్లు, ఒక టీవీ ఎత్తుకెళ్ళగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు షాప్ యాజమాని తెలిపారు.

ఆరోగ్య ఉపకేంద్రంలో చోరీ

ఆర్మూర్‌టౌన్ , జూన్11: మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో గల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో గుర్తుతెలియని దొంగలు చోరీకి పాల్పడినట్టు ఆలస్యంగా తెలిసింది. శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు ఆరోగ్య ఉపకేంద్రంలోని ఒక సిలిండర్, ఫ్యాన్, రెండు బీపీ ప్యాడ్‌లు, ఎత్తుకెళ్ళారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ఏఎన్ఎంలు విధులు నిర్వహించుకొని తిరిగి వచ్చేసరికి మళ్ళీ దొంగలు చోరీకి పాల్పడుతుండడంతో స్థానికుల సహాయంతో పోలీసులకు సమాచారం అందించి దొంగలను పట్టించారు. దొంగిలించిన సామాన్‌లను షాప్ దుకాణదారుడికి విక్రయించినట్టు తెలిసింది.

నాట్ విల్లింగ్ ఇచ్చిన వారి పేర్లను తొలగించాలి

నిజామాబాద్ అర్బన్, జూన్ 11: ఉపాధ్యాయ పదోన్నతుల సీనియారిటీ జాబితా నుంచి గతంలో పదోన్నతుల సందర్భంగా రెండుసార్లు నాట్ విల్లింగ్ ఆప్షన్ ఇచ్చిన ఉపాధ్యాయుల పేర్లను తొలగించి తదుపరి అర్హత కలిగిన ఉపాధ్యాయుల పేర్లను పదోన్నతుల జాబితాలో చేర్చాలని టీఎస్ యుటిఎఫ్ నాయకులు మంగళవారం డీఈవో దుర్గాప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సబ్జెక్టుల వారిగా పదోన్నతుల కోసం ఏర్పడిన ఖాళీ సంఖ్యను కూడా విడుదల చేయాలని డీఈవోను కోరారు. డీఈవోను కలిసిన వారిలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్యానంద్, కార్యదర్శి ఆనందం, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, భాజన్న తదితరులు ఉన్నారు.

పిల్లలను బడిలో చేర్పించాలి

రెంజల్,జూన్11: బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని మండల పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు సోమలింగం గౌడ్, సాయారెడ్డి అన్నారు. మంగళవారం దూపల్లి గ్రామంలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని విద్యార్థులకు తల్లి దండ్రులకు సూచించారు. బడిబాట కార్యక్రమం ఈ నెల 19వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను స్థానిక పాఠశాలలో చేర్పించడానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పాఠశాల్లో ఉత్తమ బోధన అందిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి పిల్లవాడు సద్వినియోగం చేసుకోవాలని తల్లి దండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వెంకట లక్ష్మీ, ఉపాధ్యాయులు కృష్ణ, ప్రభాకర్, శ్రీనివాస్, రాధ, లక్ష్మీ, దేవమ్మ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటినిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందజేత

గాంధారి, జూన్ 11:గాంధారి మండలంలోని సర్వాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షుడు వెంకట్ కుటుంబానికి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు రూ.4లక్షల ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా ఆయన ఎన్నికల హామీలో ఇచ్చిన ప్రకారం తన జీతంలోని కేవలం రూ.1 తీసుకుని మిగిలిన జీతాన్ని ప్రజల సంక్షేమానికి వినియోగించనున్నట్లు తెలిపారు.ఇటీవల మరణించిన వెంకట్‌కుటుం బానికి తన రెండునెలల జీతాన్ని అందించానని తెలిపారు.నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధిచేస్తానని మాటలలో కాక చేతలలో చేసి చూపిస్తానని తెలి పారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సౌదీలో గుండెపోటుతో యువకుడి మృతి

రామారెడ్డి, జూన్ 11: రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన షేక్‌యూసఫ్(45) అనే యువకుడు మృతిచెందాడు. మే 30 న బతుకుదెరువుకోసం సౌదీ వెళ్లాడు. ఆరోగ్య పరిస్థితి బాగలేక ఈనెల 7న గుండెపోటుతో అక్కడే మృతిచెందినట్లు మృతుడి తల్లిదండ్రులు నీజాఒద్దిన్, షైమది తెలిపారు. మంగళవారం మృతిచెందిన సమాచారం అందడంతో కుటుంబీకులు కన్నీరుమున్నీరయ్యారు. తన కూమారుడు మృతదేహాన్ని తీసుకువచ్చేందుకు సహకరించాలని వారు కోరారు.మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

చక్కెర ఫ్యాక్టరీలను ప్రభుత్వమే తెరిపించాలి

● అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య

పెద్దబజార్, జూన్ 11: జిల్లాలో మూతబడిన చక్కెర పరిశ్రమలను కొత్త ప్రభుత్వం వెంటనే తెరిపించి నడిపించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని కోటగల్లిలో గల ఎన్ఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడారు. గత పాలకుల తప్పుడు విధానాల మూలంగా జిల్లాలో గల ఎన్ఎస్ఎఫ్ బోధన్, ఎన్‌సీ ఎస్ఎఫ్ సారం గపూర్ చక్కెర ఫ్యాక్టరీలు మూతబడ్డాయని, కొత్త ప్రభుత్వం ఫ్యాక్టరీలను తెరిపిస్తామని రైతులకు ఇచ్చిన హామీ మేరకు సబ్‌కమిటీ చేశారని, ఈ కమిటీల పేరుతో కాల యాపన కాకుండా ప్రభుత్వం వెంటనే తెరిపించి నడిపించాలన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పంటలకు, దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని రుణమాఫీ వెంటనే అమలు పర్చాలన్నారు. ప్రతి పంట సమయంలో ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిం చాలని, నేటికీ మద్దతు ధరను ప్రకటించడంలో జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథ్ సిఫారసు మేరకు పంట పెట్టుబడులపై సీ2 + 50 శాతం అదనంగా ధర ఇవ్వాలని ఆయన అన్నారు. సమావేశంలో సంఘం నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, ఉపాధ్యక్షులు సాయిలు, అగ్గు ఎర్రన్న, దేవన్న, బాబురావు, బన్ని తదితరులు పాల్గొన్నారు.

రూ.500లు అప్పు తీర్చలేదని ఇద్దరిని హత్య చేసిన వ్యక్తికి జీవితఖైదు

నిజామాబాద్ లీగల్, జూన్ 11:ఐదువందలు అప్పు తీర్చలేదని తల్లి, కొడుకుని హత్య చేసిన వరికుప్పల శ్రీనివాస్‌కు మంగళవారం జీవితఖైదు శిక్ష విధిస్తు జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళితే మామిడిపల్లికి చెందిన వరికుప్పల శ్రీనివాస్ వృత్తి రిత్యా ట్రాక్టర్ డ్రైవర్. అదే కాలనీకి చెందిన అనిల్‌గౌడ్‌కు శ్రీనివాస్ 500ల రూపాయలు అప్పుఇవ్వగా తీసుకున్న అప్పు ఇవ్వమని అనిల్‌గౌడ్‌కు అడగగా తాను ఇవ్వనని కులం పేరుతో దూషించడంతో తనపై కక్షపెంచుకొని 07-11-2021 నాడు శ్రీనివాస్‌గౌడ్ గొడ్డలి తీసుకొని అనిల్ గౌడ్ ఇంటికి వెళ్లి రాత్రి డబ్బులు ఇవ్వమని గొడవ పెట్టుకొని గొడ్డలితో అనిల్‌గౌడ్‌పై కాలు, తలపై కొట్టగా అడ్డువచ్చిన తల్లిపై కూడా తలపై కొట్టగా తల్లి, కొడుకు అక్కడికక్కడే మరణించారు.

చనిపోయారని నిర్ధారించుకొని అక్కడి నుంచి వెళ్లిపోగా చుట్టుపక్కల వారి సమాచారంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని ముద్దాయిని కోర్టులో హాజరుపర్చగా పీపీ రవిరాజు తగిన ఆధారాలతో కోర్టులో వాదించగా వివరాలను పరిశీలించిన జడ్జి ముద్దాయి వరికుప్పల శ్రీనివాస్‌కు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ అదనంగా 2వేల రూపాయల జరిమానా చెల్లించాలని తీర్పు చెప్పారు.

'మహిళా అభ్యున్నతే మ్యాక్స్ ధ్యేయం'

డిచ్‌పల్లి, జూన్11: మహిళల అభ్యున్నతి కోసం మ్యాక్స్ మహిళా సంఘాలు ఎంతో చేయూతనందిస్తున్నాయని మహిళలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించడం వల్లనే ఈ ఏడాది రూ.7లక్షల ఎనిమిది వేల ఆదాయం సమకూరిందని అధ్యక్షురాలు రాజమణి అన్నారు. మంగళవారం డిచ్‌పల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 1546 మ్యాక్స్ సంఘ సభ్యుల్లో సంఘానికి ఆర్థిక చేయూతనిచ్చేందుకు పాడి పశువుల అభివృద్ధి పథకం, వ్యవసాయ పనిముట్ల కోసం, వ్యాపార నిర్వహణకు సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రతీ సభ్యునికి సంస్థ యొక్క బీమా సదుపాయం చేయిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ సర్వోన్నత్‌రావు సిబ్బంది పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథంతో అధ్యయనం చేయాలి

ఆర్మూర్‌టౌన్ , జూన్11: సామ్రాజ్యవాదం, యుద్దోన్మాదం ప్రపంచ మార్కెట్‌ను కబలించడానికి శాస్త్రీయ దృక్పథంతో సమాజాన్ని అధ్యాయనం చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్వేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పీడీఎస్‌యు రాష్ట్ర స్థాయి రాజకీయ విజ్ఞాన తరగతులకు ఆయన పాల్గొని జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు, మన కర్తవ్యం అనే అంశాలపై కార్యకర్తలకు బోధించారు. ప్రపంచంలో జరుగుతున్న యుద్దాలన్ని సామ్రాజ్యవాదుల కుట్రేనని, దేశంలో మోదీ కుట్రపూరిత పాలనకు ప్రజలు చెక్ పెట్టారని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విస్మరిస్తే ఎంతటి వారికైన బుద్దిచెబుతారని అన్నారు. విప్లవ విద్యార్థులు సామాజ పురోగతికి ఉద్యమించి పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ, ప్రధానకార్యదర్శి నామాల అజాద్, ఎస్.నాగేశ్వర్‌రావు, నరేందర్, అనిల్, పృథ్వీ, అఖిల్, సాయి. సురేష్, గణేష్, ఆనిల్, అశోక్, వెంకటేష్, దీపిక, కావ్య, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులపై చేయిచేసుకుని పరారైన యువకులు

ఖిల్లా జూన్ 11 : నగరంలోని ఆరవటౌన్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు పోలీసు సిబ్బందిపై ఇద్దరు యువకులు చేయిచేసుకుని తప్పించుకుని పరారయ్యారు. ఈ ఘటన సోమవారం రాత్రి సారంగపూర్ సమీపంలో గల ఓ హోటల్ వద్ద జరిగింది. డ్యూటీలో ఉన్న పోలీసు సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించిన ఇద్దరు యువకుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఆరవటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో అర్ధరాత్రి సమయంలో ఓ హోటల్‌లో ఇద్దరు యువకులు భోజనం చేశారు. అనంతరం వారు తిన్న భోజనానికి బిల్లుకట్టమని హోటల్ యజమాని వారిని అడ్డుకున్నాడు. దాంతో వారు యజమానికి ఇప్పటి వరకు హోటల్ తెరచి ఉంచావని ఆయనపై దాడికి దిగారు. డయల్ 100కు కాల్ చేయగా పోలీసులు అక్కడికి చేరుకుని ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించడానికి యత్నించగా వారు పోలీసులపైనే తిరుగబడి వారిని నెట్టివేసి పరారయ్యారు. కేసునమోదు చేసి వారి కోసం గాలిస్తున్నట్లు ఇంచార్జీ ఎస్ఐ మొగలయ్య తెలిపారు.

అంగన్‌వాడీ సెంటర్‌లో భగీరథ నీటి లీకేజీ

మోస్రా,జూన్11: మండలంలోని చే నెంబర్ తండా(దుబ్బ)గ్రామంలో గల అంగన్‌వాడీ సెంటర్ వద్ద మిషన్ భగీరథ పైపు లీకేజీ అవుతుంది. కొద్దిపాటిగా ఉన్న లీకేజీ రోజురోజుకు పెద్దగా మారడంతో అధిక మొత్తంలో లీకేజీ ద్వారా తాగునీరు వృథాగా పోతోంది. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రం వద్ద పిల్లలు జారుడుబండ ఆడుకునే వద్ద నీరు ఎక్కువగా నిలిచి ఉండటంతో బురదమయంగా మారింది. అసలే వర్షాకాలం ఆగి ఉన్న మురికి నీరు వల్ల దోమలు విజృంభిస్తున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. లీకేజీతో తాగునీరు సైతం కలుషితం అయితే రోగాలు ప్రబలే ఆస్కారం ఉంది. వెంటనే మరమ్మతులు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. వివరణ కోరగా మిషన్ భగీరథ ఏఈ సాత్విక లీకేజీ స్థలాన్ని పరిశీలించి త్వరగా మరమ్మతులు చేపిస్తామన్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరాపై పరిశీలన

నవీపేట : మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం మిషన్ భగీరథ నీటి సరఫరాపై అధికారులు పరిశీలన జరిపారు. గ్రామాలలో మిషన్ భగీరథ నీటి సరఫరా సక్రమంగా జరుగుతుందా, సరఫరా కాని చోట్ల గల కారణాల వంటి వివరాలను సేకరించారు. మంగళవారం నుండి 10రోజుల పాటు గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఈ సర్వే చేపట్టడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. పోతంగల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీవో రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి నరేష్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

● నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివా : ఎల్లారెడ్డి ఎమ్మెల్యే



వెల్లుట్లలో విద్యార్థులకు యూనిఫాం,పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి, జూన్ 11 : ప్రభుత్వ పాఠశాలలోనే సకల సౌకర్యాలతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే చదివిన వారే ఎక్కువగా ఉన్నారని నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల పేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్క పిల్లల తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ బడిలో చదివించేలా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, ఎంఈవో వెంకటేశం, ఏపీఎం, నాయకులు నాగం గోపికృష్ణ, గయాజుద్దీన్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

మాల్తుమ్మెద పాఠశాల అభివృద్ధి పనుల పరిశీలన



మాల్తుమ్మెదలో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

నాగిరెడ్డిపేట,జూన్ 11 : మండలంలోని మాల్తుమ్మెద ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు మంగళవారం స్థానిక ఎంపీపీ వినీత, జడ్పీటీసీ ఉమ్మన్న గారి మనోహర్‌రెడ్డిలు పరిశీలించారు. పాఠశాలలో చేపట్టిన పనులను నాణ్యత ప్రమానాలకు అనుగుణంగా ఉండాలని, పనులు త్వరగా పూర్తి చేయాలని వారు కోరారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని నర్సరీల ద్వారా మొక్కలను పెంచుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత వర్షాకాలంలో వర్షాలు కురిసిన వెంటనే హరితహారం ద్వారా గ్రామంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పర్బన్న, నాయకులు దుర్గారెడ్డి, మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా గోవులను తరలిస్తే కఠిన చర్యలు



వాహనాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

భిక్కనూరు, జూన్ 11: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గోవు లను తరలిస్తే కఠినచర్యలు తప్పవని భిక్కనూరు ఎస్సై సాయి కుమార్ హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భిక్కనూరు టోల్‌గేట్ సమీ పంలో ప్రత్యేకంగా వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఎస్సైమాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా గోవులను తరలించే వారిపట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. గోవులను ఎవరైనా తరలించే, ఎలాంటి సమాచారం ఉన్న తమకు సమా చారంఅందజేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ దేవతల పండుగ

నసురుల్లాబాద్, జూన్ 11 : నసురుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రతియేటా నిర్వహించే విధంగా గ్రామంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ దేవతలను, పాడి పంటలు పండి గ్రామస్తులు రైతులు చల్లగా ఉండాలని గ్రామ దేవతలకు గ్రామస్తులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకు లు, మహిళలు భారీ సంఖ్యలో గ్రామంలోని ప్రతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

కామారెడ్డిటౌన్,జూన్ 11: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పెద్దబజార్‌లో గల పాత హనుమాన్ ఆలయం వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, సింధూరపూజ,చందనవిలేపన, మన్యుసూక్త మంత్ర యజ్ఞం, పూర్ణహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

గాంధారిలో ఇంటింటి సర్వే

గాంధారి, జూన్ 11: గాంధారి మండలంలో మిషన్‌భగీరథ తాగునీటి నల్లకనె క్షన్‌లపై ఇంటింటికి మంగళవారం పంచాయతీ రాజ్ అధికారులు సర్వేను నిర్వహిం చారు.ఈ సందర్భంగా పేట్‌సంగెం గ్రామంలో ఎంపీఓ రాజ్ కిరణ్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన యాప్‌లో మిషన్ భగీరథకు చెందిన తాగునీటి గురించి నమోదుచేశారు. మం డలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రభుత్వం ఆదేశంతో ఈ సర్వేను చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి నాగరాజు,అరుణ్, ఓంకార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు పెట్టెలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలి



భిక్కనూరు తహసీల్దార్‌కు దరఖాస్తులను అందజేస్తున్న దృశ్యం



దోమకొండలో తహసీల్దార్‌కు దరఖాస్తులను అందజేస్తున్న దృశ్యం



తహసీల్దార్‌కు వినతి పత్రాలు అందిస్తున్న నాయకులు

భిక్కనూరు,జూన్ 11:కామారెడ్డి నియోజకవర్గంలోని అన్నిగ్రామాల్లో ఎమ్మె ల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో వచ్చిన ఫిర్యాదులు, ధరఖాస్తులను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించా లని భిక్కనూరు మండల బీజేపీ నాయకులు కోరారు. మంగళవారం మం డలవ్యాప్తంగా ఫిర్యాదుల పెట్టేలో వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను భిక్క నూరు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ శివప్రసాద్‌కు బీజేపీ నాయ కులు అందజేశారు. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టేల్లో రెవిన్యూకు సంబంధించి 103 ఫిర్యాదులు, నాలుగు రేషన్‌కార్డుల ధరఖాస్తులు, పారిశుద్యంపై 12 ఫిర్యా దు లు, పింఛన్లకై 35ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వీటిని తహసీల్దార్, ఎం పీడీవోకు అందజేయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయ కులు రమేష్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి,తిరుమలేష్, శంకర్, విలాస్, బక్క కుమార్, ప్రవీణ్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ:కామారెడ్డి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి గ్రామగ్రామాన ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెల్లో మండలానికి సంబంధించి 47 ఫిర్యాదులు వచ్చాయని బీజేపీ మండలాధ్యక్షుడు మద్దూరి భూపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలానికి సంబంధించి ఫిర్యాదులను పరిష్కారించాలని తహసీల్దార్ సంజయ్‌రావు, ఎంపీడీవో రమేష్‌కు వెర్వేరుగా తమ కార్యాలయాల్లో మంగళవారం దరఖాస్తులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ దోమకొండ మండల ఇంచార్జ్ కుంట లక్ష్మారెడ్డి, నాయకులు చింతల రాజేష్, పన్యాల రవీందర్‌రెడ్డి, కంది మనోజ్ కుమార్, రవి, శ్రీనాథ్ పాల్గొన్నారు.

రాజంపేట: నియోజకవర్గంలోని ప్రజసమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి గ్రామగ్రామన ఏర్పాటుచేసిన ఫిర్యా దుల పెట్టెలో వచ్చిన ఫిర్యాదులను తహసీల్దార్,ఎంపీడీవోల దృష్టికి తీసుకెళ్ళినట్లు బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి నరేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయా అధికారులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు ఉంటే నేరుగా తనకి సంప్రదిస్తే పరిష్కరిస్తానని తెలుపడంతో పాటు ఆసమస్యలను అధికారులు తీర్చేలా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపుతు న్నారని తెలిపారు. విద్య, వైద్యానికి సంబంధించి నేరుగా ఎమ్మెల్యే పరిష్కా రానికి కృషిచేస్తున్నారని, రెవెన్యూ,రేషన్‌కార్డులు,పింఛన్‌కు సంబంధించిన ఫిర్యాదులను స్థానిక అధికారులకు అందేలా చూస్తున్నాడని తెలిపారు. మం డలానికి సంబంధించి 17 ఫిర్యాదులు తహసీల్దార్‌కు,4 ఫిర్యాదులు ఎంపీడీవో అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు గంగారెడ్డి, సంపత్‌రెడ్డి, రమేష్, రాము,సాయిరెడ్డి, దుర్గప్రసాద్, మనోహర్, సంతోష్, నరేష్,శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పాఠశాలల పునః ప్రారంభం

● విద్యార్థులకు స్వాగతం పలుకనున్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ● ప్రభుత్వ పాఠశాలల్లో స్వాగతం పలకనున్న సమస్యలు

మద్నూర్, జూన్ 11: పండుగ వాతావరణంలో పాఠశాలలు ప్రారంభించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుండగా, అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి పునఃప్రారంభించడానికి ప్రైవేట్ పాఠశాలల యజమానులు ఏర్పాట్లు చేస్తున్నారు. పలు ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులకు సమస్యలతో స్వాగతం పలకనున్నాయి. ప్రైవేట్ పాఠశా లలు మాత్రం మేకపోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తూ నామమాత్రపు సదుపాయాలతో ప్రారంభం కానున్నాయి.

● విద్యార్థులకు అందని పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు

ఉమ్మడి మద్నూర్ మండలంలోని 64 ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న సుమారు 12 వేల మంది విద్యార్థులకు విద్యా సంవత్సరం తొలి రోజునే ఒక్కో విద్యార్థికి రెండు జతల యూనిఫామ్స్ పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు ఇవ్వాల్సి ఉంది. కాని ఇప్పటి వరకు మండల స్థాయికి చేరకపోవడంతో పాఠ్య పుస్తకాలు యూనిఫామ్స్ ఎప్పుడు వస్తాయోనని ఎదురు చూస్తున్నారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో 75 శాతం పుస్తకాలు రాగా యూనిఫామ్ మాత్రం ఇప్పటి వరకు మండలానికి చేరుకోలేదు. అలాగే మన ఊరు మన బడి కింద మంజూరైన పాఠశాలల్లో పూర్తి సౌకర్యాలు కల్పించక అసౌకర్యాలతోనే కొనసాగనున్నాయి. ఈ విద్యా సంవత్సరం 2024-2025లో 220 రోజులు పని చేయనున్నాయి. మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో సైతం సదుపాయాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. వేలాది రూపాయల ఫీజులను వసూలు చేస్తున్న యాజమాన్యాలు మౌలిక వసతుల కల్పనకు మాత్రం విస్మరిస్తున్నట్లు తెలుస్తుంది. మెజారిటీ పాఠశాలల్లో అర్హులైన బోధన సిబ్బంది లేకపోవడం ఇరుకైన భవనంలోకి కొనసాగుతుండటం విద్యార్థులకు సరిపడ మూత్రశాలలు లేకపోగా రోజుకు సరిపడా తాగు నీరు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. క్రీడా స్థలం క్రీడా సామాగ్రి అందని ద్రాక్ష, పైగా విద్యా సామాగ్రి విక్రయాల పేరుతో అప్పుడే దోపిడీకి తెరలేపినట్లు తెలుస్తోంది. ఈసారి ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు ఇవ్వరాదని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ అది ఎంత వరకు అమలవుతుందో వేచి చూడాల్సిందే.

● నాలుగు మండలాలకు ఒకే ఎంఈవో

ఉమ్మడి మద్నూర్ మండలంలో డోంగ్లీ, మద్నూర్‌తో పాటు బిచ్కుంద, జుక్కల్ మండలాలకు సైతం ఒకే ఎంఈవో ఉండటంతో సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నట్లు తెలుస్తుంది.

నిజాంసాగర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిశీలన

నిజాంసాగర్, జూన్ 11: నిజాంసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ నోడల్ అధికారి సలాం పరిశీలించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు ఆదేశాల మేరకు కళాశాలను సందర్శించి నట్లు వివరించారు. కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. మండల, పరిసర ప్రాంతాల విద్యార్థులు అడ్మిషన్లు పొందాలని సూచించారు. ఈ కార్య క్రమంలో జూనియర్ అసిస్టెంట్ పి.సాయిరాం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, అనిస్,రాము రాథోడ్, గంట్ల రమేష్, చందా ప్రవీణ్, తదితరులున్నారు.

బైక్ చోరీ కేసులో ఒకరికి మూడు నెలల జైలు

బాన్సువాడ, జూన్ 11: బాన్సువాడ పట్టణంలోని వారంతపు సంతలో గత మార్చి నెలలో బైక్ చోరి చేసిన కేసులో కంగ్టి మండల్ తాడ్కుల్ గ్రామానికి చెందిన సుప్నారే జ్ఞానేశ్వర్ అనే వ్యక్తికి ఐపీసీ 379 ప్రకారం మూడు నెలల జైలు శిక్షతో పాటు వంద రూపాయల జరిమానను బాన్సువాడ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ భార్గవి మంగళవారం తీర్పు వెల్లడించినట్లు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీరయ్య, హెడ్‌కానిస్టేబుల్ సురేష్ తెలిపారు.

బీర్కూర్ పీహెచ్‌సీలో మహిళా వైద్య శిబిరం

బీర్కూర్, జూన్ 11:బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రా థమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈశిబిరంలో పీహెచ్‌సీ వైద్యులు శ్రీలేఖ, గిరీష్‌లు 30ఏళ్ల పైబడిన మహిళలందరికీ వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, మహిళలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

గాంధారి, జూన్ 11:గాంధారి మండలంలోని గుర్జల్ తండాలో మంగళవారం విద్యుత్ షాక్‌తో గేదె మృతిచెందింది. తండాకు చెందిన సర్థార్ గేదెను పశువుల మేతకు తరలిం చాడు. మధ్యాహ్నం సమయంలో గేదె మేత మేస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందిందని తండా వాసులు పేర్కొన్నారు.

రోడ్డుకు అడ్డుగా ఉన్న కొమ్మను తొలగించారు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



రోడ్డుకు అడ్డుగా ఉన్న కొమ్మ (ఫైల్)



అడ్డుగా ఉన్న కొమ్మను తొలగించిన దృశ్యం

దోమకొండ, జూన్ 11: దోమకొండ మండలం నుంచి కామారెడ్డి, హైదరాబాద్‌కు ప్రతీ రోజు వందల వాహనాలు, వేల మంది బైక్‌లపై, ఆటోలు ఇతర వాహనాలు రాకపోకాలు సాగిస్తుంటారు. దోమకొండ నుంచి బీటీఎస్ వైపు వెళ్లే రోడ్డులో ఈదురు గాలులకు విరిగి పడ్డ చెట్టు కొమ్మ అడ్డుగా ఉండిపోయింది. 'రోడ్డుపై అడ్డంగా చెట్టు కొమ్మ'అనే వార్తను 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురించడంతో సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డులో అడ్డుగా ఉన్న కొమ్మను పక్కకు తీయించారు. ఆర్టీసీ బస్సులతో పాటు భారీ వాహనాలకు ఇబ్బందులు తప్పాయి. దీంతో ప్రతీ రోజు అటుగా ప్రయాణాలు సాగించే వారు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు.

విండో చైర్మన్‌కు మాజీ ఎమ్మెల్యే సన్మానం

బీర్కూర్, జూన్ 11: బీర్కూర్ మండలం వీరాపూర్ గ్రామంలోని మిర్జాపూర్ విండో చైర్మన్ రాంబాబు ఇటీవల ఏకగ్రీవ ఎన్నికయ్యారు. ఇదిలా ఉండగా మంగళవారం నూతనంగా విండో చైర్మన్‌గా ఎన్నికైన రాంబాబును మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సీట్లను తినిపించారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి విదేశాలకు వెళ్లారు. మంగళవారం స్వదేశానికి తిరిఇ వచ్చారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు ముందే చేరుకున్న బీర్కూర్ కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్వరాజ్ పటేల్, తదితరులు ఉన్నారు.

బీర్కూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

బీర్కూర్, జూన్ 11 : బీర్కూర్ మండల కేంద్రంలోని లయన్స్ భవనంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి లయన్స్ డాక్టర్ సతీష్ పరీక్షలు నిర్వహించారు. చిన్న పాటి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేశారు. మోతి బిందు బాధపడుతున్న వారిని గుర్తించారు. వారికి లయన్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు చేయించనున్నట్లు లయన్స్ అధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు.

సంఘం గ్రామంలో బడిబాట

నసురుల్లాబాద్,జూన్ 11: నసురుల్లాబాద్ మండలం సంఘం గ్రా మంలో, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ పాష్య విఠల్, అనంతరం ఉపాధ్యాయులు గ్రామ వీధుల్లో తిరుగుతూ గ్రామస్తులతో మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ విఠల్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో రైతులకు సిబ్బంది అంటుబాటులో ఉండాలి

● జిల్లా వ్యవసాయాధికారిణి భాగ్యలక్ష్మీ



భిక్కనూరులో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

భిక్కనూరు,జూన్ 11:గ్రామాల్లో రైతులకు సిబ్బంది అంటుబాటులో ఉండాలని జిల్లా వ్యవసాయాధికారిణి భాగ్యలక్ష్మీ సూచించారు.మంగళవారం భిక్కనూరులో కామారెడ్డి డివిజన్ పరిధిలోని ఏఈవోలతో డీఏవో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈమేరకు డీఏవో మాట్లాడుతూ వానాకాలం సాగు పనులు ప్రారంభమైన దృష్ట్యా ఏఈవోలు రైతులకు అందుబాటులో ఉండి అధిక దిగుబడులు సాధించేలా సూచనలు, సలహాలు అందించాలన్నారు. విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించేలా వారిఇక అవగాహన కల్పించాలని,నకిలీవిత్తనాలు, కాలంచెల్లిన విత్తనాలు విక్రయించకుండా విత్తనాల దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ అపర్ణ, ఏవోలు రాధ, పవన్, శ్రీనివాస్, సుప్రజ్యోతి, రమ్య, కామారెడ్డి డివిజన్లలోని ఏఈవోలు పాల్గొన్నారు.

పెండింగ్ మెస్ బిల్లులను చెల్లించాలంటూ ధర్నా



ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

బాన్సువాడటౌన్ , జూన్ 11: పెండింగ్ మెస్ బిల్లులను తక్షణమే చెల్లించాలంటూ మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్‌రాములు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన బకాయి బిల్లులను చెల్లించాలని, అన్ని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ఇచ్చిన హామీ మేరకు రూ.10 వేల గౌరవ వేతనం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవోకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నీలాబాయి , ముస్తఫా, స్వరూప, మల్లమ్మ, సాయన్న తదితరులున్నారు.

హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

కామారెడ్డిటౌన్,జూన్ 11:మున్సిపల్ కార్మికులు తమ హక్కులు సాధించుకోవడానికి పోరాటాలకు సిద్ధం కావాలని మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజనర్సు పిలుపునిచ్చారు. మంగళవారం కార్మికులతో ఏర్పా టు చేసిన సమావేశంలోఆయన మాట్లాడారు.తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్,సీఐటీయూ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు తరగ తులు నిర్వహించారని తెలిపారు. జూన్ 15 వరకు మున్సిపాలిటిలలో కమిష నర్లకు స్థానిక సమస్యలపైన వినతి పత్రం అందిం చాలని తెలి పారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 16,17 ఎమ్మెల్యేకు, ఎంపీలకు వినతిపత్రం ఇవ్వాలని తెలిపారు.జూన్ 26 కలెక్టరేట్ ముందు ధర్నా చేయా లని తెలిపారు.

విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి

సదాశివనగర్,జూన్ 11:విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను సద్విని యోగం చేసుకోవాలని ట్రాన్స్‌కోఏఈ సాలియానాయక్ తెలిపారు. సదాశివ నగర్ మండల కేంద్రంలోబుధవారం నిర్వహిస్తున్న సమస్యల వేదికలో సందే హాలను,సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో ఉం టుందని తెలిపారు. సదాశివనగర్, రామారెడ్డి,మాచారెడ్డి, వెల్పుగొండ మండ లాలకు చెందినవారు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.

ప్రమాదవశాత్తు వ్యవసాయకూలీ మృతి

భిక్కనూరు, జూన్ 11: వ్యవసాయ కూలీ పనికి వెళ్లి ప్రమాదవశాత్తు ఒడ్డుపై నుంచి పడి ఒకరు మృతిచెందిన సంఘటన పెద్దమల్లారెడ్డి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. భిక్కనూరు ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రాచకొండ గంగయ్య(65) అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ వ్యవసాయబావి వద్ద వ్యవసాయపనుల నిమిత్తం కూలీకి వెళ్లాడు. అక్కడ పనిచేస్తున్న సమయంలో ఒడ్డుపై నుండి ప్రమాదవశాత్తు కాలుజారీ బురదలో పడి ఊపిరాడక మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై వివరించారు.


రైతులకు అందుబాటులో ఉండాలి

బిచ్కుంద, జూన్ 11: బిచ్కుంద ఏడీఏ పరిధిలోని మండలాల వ్యవసాయఅధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని బిచ్కుంద ఏడీఏ లక్ష్మీ ప్రసన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏడీఏ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వర్షాకాలంలో రైతులందరూ పంటలసాగుకు భూములన్నీ చదునుచేసి సిద్దంగా ఉన్నారని పంటలసాగులో రైతులు సందేహాలు,సలహాలు ఇచ్చేందుకు ఆయా క్లస్టర్‌లలో వ్యవసాయఅధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. విదుల నిర్వహణలో రైతుల పట్ల అధికారులు అశ్రద్ద వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజలింగం తదితరులుపాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ ఆర్ఎంపీ దందా

గాంధారి, జూన్ 11: మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్దంగా నిర్వహిస్తున్న నరేందర్ ప్రథమ చికిత్స కేంద్రాన్ని మంగళవారం వైద్యబృందం ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. గాంధారి ప్రభుత్వ వైద్యుడు సాయికుమార్ ప్రథమ చికిత్స కేంద్రాన్ని పరిశీలించి కేంద్రంలో ఆసుపత్రి మాదిరిగా బెడ్స్ ఏర్పాటుచేసి వైద్యం చేస్తున్నారని తెలిపారు.జిల్లా అధికారుల సూచనల ప్రకారం తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. చిన్నపిల్లల వైద్యుడినని చెప్పుకుంటూ అధిక ఫీజులను వసూలుచేస్తున్నారని తెలిపారు.జిల్లా అధికారులకు పరి శీలన రిపోర్టును పంపిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నయిం, ఏఎన్ఎం వనిత తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి	
దర్శన్	రక్షణ
శాంతి	ఓసీ
ప్రియా 70	మనమే
ప్రియా 35	సత్యభామ

బాన్సువాడ	
మహేశ్వరి	మనమే
వెంకటేశ్వర	గం గం గణేశా

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	151	219	249
వెన్‌కాబ్(కిలో)	162	222	260

